## ఎరుకల సంఘం తాలుకా సమావేశం

**దౌల్తాబాద్, ఆగస్టు 27 ( ప్రభాతవార్త):** ఎరుకల సంఘం తాలుకా సమావేశాన్ని ఆదివారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు రాగిరి నర్సిములు మాట్లాడుతూ ఎరుకల సంఘానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించకపోవడం సరైంది కాదన్నారు. 2003లో 40 సంఘాల ఏర్పాటుతో సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాటం చేయడం జరిగిందని తెలిపారు. సంఘాల ఏర్పాటుతో అప్పట్లో దివంగత మాజీ ఎంపీ విఠల్‌రావు ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో ఏకలవ్య కాలనీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఎరుకల కులస్తులు ఐక్యమత్యంగా ఉంటూ సమస్యల సాధన కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రతీ మండల స్థాయిలో కమిటీల ఏర్పాటుతో పోరాటం కొనసాగిద్దామని తెలిపారు. కార్యక్రమంలో మద్దూర్, దౌల్తాబాద్, కొడంగల్ మండలాల ఎరుకల సంఘం అధ్యక్షులు కిష్టప్ప, బాల్‌రాజ్, హస్నాబాద్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు ఎరుకలి బాలయ్య, వెంకటయ్య, గోకఫస్లాబాద్‌కు చెందిన దేవప్ప తదితరులు పాల్గొన్నారు.




## డైల్ 100,108 అత్యవసర నెంబర్లకు ఫేక్ కాల్స్ చేయొద్దు : ఎస్పీ

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** డైల్ 100,108 లాంటి అత్యవసర నెంబర్‌లకు ఫేక్‌కాల్స్ చేయరాదని జిల్లా ఎస్పీ ఎన్,కోటిరెడ్డి అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతోమాట్లాడుతు జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే డైల్ 100,108 లాంటి నెంబర్లకు ఫేక్ కాల్స్ వస్తున్నాయని తమ దృష్టికి రావడం జరిగిందన్నారు.జిల్లా ప్రజలు ఇట్టి విషయంపైన దృష్టి పెట్టాలని,ప్రజలకు ఏదైనా శాంతిభద్రతలకు సంభందించిన అత్యావసరం ఉంటే వెంటనే డైల్ 100,మెడికల్ అత్యావసరం ఉంటే 108 నెంబర్లకు కాల్స్ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.కానీ కొందరు అకతాయిలు ఎలాంటి అవసరం లేకున్నా చుద్దాం అని డైల్ 100,108 నెంబర్‌లకు కాల్స్ చేయడం జరుగుతుందన్నారు.దయచేసి ఎవ్వరు కూడా ఈ విధంగా ఫేక్ కాల్స్ చేయరాదని తెలిపారు.ఫేక్ కాల్స్ చేయడం వల్ల అత్యసరం ఉన్నటువంటి వ్యక్తులకు ఇబ్బంది కల్గుతుందన్నారు.ఇకపై ఎవరైనా ఫేక్ కాల్స్ చేస్తే వారిపైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇదివరకే దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫేక్ కాల్స్ చేసిన వారిపైన కేసు నమోదు చేయడంజరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# బంగారు బోనమెత్తుకున్న కవితక్క

### పోచారంలో ఘనంగా బోనాల ఉత్సవాలు .. పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి బోనాల ఊరేగింపుపై హెలికాప్టర్ ద్వారా కురిసిన పూల వర్షం

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 27, ప్రభాత వార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం మున్సిపల్ గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామ దేవతల బోనాల ఉత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి మహిళలతో కలిసి ఎమ్మెల్సీ కవిత బంగారు బోనం ఎత్తుకుని ఆలయం వరకు నడుచుకుంటూ వస్తుండగా ఆకాశం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించారు. బంగారు బోనం ఎత్తుకుని ఆలయం వరకు చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులకు బోనం ఇచ్చి ఎమ్మెల్సీ అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలోకి మంత్రి మల్లారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ కవిత వెళ్లి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రితో పాటు ఎమ్మెల్సీకి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు మంత్రి మల్లారెడ్డితో కలిసి పోచారం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బద్దం మమతరాణిజగన్‌మోహన్ రెడ్డిల నివాసానికి వెళ్లారు. అక్కడి నుండి బోనం ఎత్తుకుని ఆలయానికి చేరుకున్నారు. ఈ సమయంలో పలుమార్లు ఆకాశంలో హెలికాప్టర్ చక్కర్లు కొడుతూ పూలవర్షం కురిపించింది. దీంతో స్థానికులు ఆసక్తిగా తిలకించారు. మంత్రి మల్లారెడ్డితో పాటు ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికిన పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ బి. అనంత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ ఎ. శైలజ తదితరులున్నారు.


పోచారంలోని పోచమ్మ, మహంకాళమ్మ అమ్మవార్ల ఆలయాలకు బంగారు బోనం ఎత్తుకుని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ఎమ్మెల్సీ కవిత, మంత్రి మల్లారెడ్డి


అలియాబాద్ చౌరస్తా వద్ద ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు

## ఎమ్మెల్సీ కవితకు బిఆర్ఎస్ నాయకుల స్వాగతం

**శామీర్‌పేట, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కవితకు శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు, పలువురు పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగ స్వాగతం పలికారు. ఆమెతో పాటు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి కూడ పాల్గొన్నారు. ఆదివారం మధ్యాహ్నం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, అలియాబాద్ గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీకి చెందిన నాయకులు పాల్గొని ఎమ్మెల్సీ కవితకు ఘనంగ స్వాగతం పలికారు. అలియాబాద్ చౌరస్తా వద్ద సిఎంఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన విందు కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత విచ్చేశారు. ఎమ్మెల్సీ కవితనే మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి స్వాగతం పలికి సన్మానించగ, తిరిగి ఆయనను ఎమ్మెల్సీ కవిత శాలువాతో ఆయనను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో విచ్చేసి ఆమెకు ఘనంగ స్వాగతం పలికారు. మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డిలు ముందుగానే విచ్చేసి ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికారు. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల బిఆర్ఎస్ నాయకులు, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొని ఎమ్మెల్సీ కవితను కలుసుకుని స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డితో పాటు శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, సర్పంచులు గుర్క కుమార్‌యాదవ్, ఎస్.మోహన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, కెసిఆర్ సేవాదళం రాష్ట్రకార్యదర్శి ఎండి అప్జల్‌ఖాన్, బిఆర్ఎస్ నాయకులు బి.నర్సింహ్మారెడ్డి, నందుగౌడ్, తుంకి రమేశ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన పథకం కళ్యాణ లక్ష్మి పథకం

### ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**కొందుర్గు, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో అడుగడుగునా మానవీయ విలువలు ప్రతిబింబించాలని బావించి పేద ఆడపిల్లల పెండ్లికి ఆర్థికంగా సహాయ పడేలనే సదాశయంతోనే ప్రవేశపెట్టిన జనంమెచ్చిన పథకం కళ్యాణ లక్ష్మి అని ఎమ్మెల్యేయ అంజయ్య యాదవ్ కొనియాడారు. ఆదివారం మండల కేంద్రంలోని జీఎం పటేల్ పంక్షన్ హాల్లఓ కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అక్కడే 37వ సౌత్ ఇండియా కుంగ్‌ఫూ చాంఫియన్ షిపు కరాటే పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరి ముఖాలలో చిరునవ్వు చూడాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాల సంక్షేమ, ఉపాధి అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నారని ఎమ్మెల్యే వివరించాఉ. అంతకుముందు మండల పరిధిలోని తిర్మన్‌దేవునిపల్లి తారు రోడ్డు నిర్మాణనం పనులు శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ ఆవరణలో గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోతురాజు జంగయ్య, జడ్పీటీసీ ఎదిరా రాగమ్మ, బంగారు స్వరూప సర్పంచులు కావలి ఆదిలక్ష్మీయాదయ్య, శ్రీధర్‌రెడ్డి, కుమ్మరి బాల్‌రాజ్, నర్సింహ్మారెడ్డి, నాయకులు, రామకృష్ణ,, గోపాల్, సుందరయ్య, పవన్‌కుమార్, జగదీశ్వర్‌గౌడ్, యాదగిరి, కుమార్, రెడ్డి నర్సింలు, పి.చంద్రశేఖర్, రాములు, హాఫీజ్, శంకర్‌గౌడ్, గోపాల్ నాయక్, కరాటే రమేష్, వి.మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ.. బర్త్‌డేల సంబరాలు..

### షాద్‌నగర్‌లో జోరుగా నాయకుల బర్త్‌డే సెలబ్రేషన్స్ అన్ని పార్టీల్లో ఇదే తంతు.. ఎన్నికలే హద్దు

**షాద్‌నగర్, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :** ఎన్నికలు సమీపిస్తుండటంతో షాద్‌నగర్‌లో ప్రస్తుతం జన్మదిన సంబరాల హంగామ నడుస్తుంది... ప్రధాన పార్టీలైనా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలలోని ప్రధాన నాయకుల బర్త్‌డేలు సెలబ్రేషన్స్ ఈ ఏడాది అంబరాన్ని అంటేలా నిర్వహిస్తున్నారు. ప్రజలకు చేరువ కావడమే లక్ష్యంగా... ఎన్నికలే హద్దు అనే విధంగా అభిమానులు, కార్యకర్తల ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా బర్త్‌డేల సెలబ్రేషన్స్ జరుగుతున్నాయి. ఓ సారి పరిశీలిస్తే...

**ఇక్కడ ఎన్నికల హడావిడి ఎప్పుడో మొదలైంది...**

రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం మొదలు కాకముందే షాద్‌నగర్‌లోని నేతలు ప్రారంభించేశారు. ఈ ఏడాది ప్రారంభం నుంచే షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎన్నికల హడావిడి మొదలైంది.... ముఖ్యంగా ఈ సారి ఎన్నికల బరిలో నిలబడాలి అనుకునే ప్రధాన అభ్యర్థులు తమ తమ బర్త్‌డే సెలబ్రేషన్స్‌ను మాత్రం మాములుగా చేసుకోవడం లేదు. పట్టణంలోని ముఖ్యకూడలీల్లో, ప్రధాన దారుల్లో అభిమానులు, కార్యకర్తల మధ్య ర్యాలీలు, డీజేలతో ధూంధాంలు వంటి కార్యక్రమాలు చేపడుతూ గ్రాండ్‌గా చేస్తున్నారు.

**నెలల వ్యవధిలోనే**

షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అగ్రనాయకుల బర్త్‌డేలు అన్ని మూడు, నాలుగు నెలల వ్యవధిలోనే వెంట వెంటనే ఉండటం ఇక్కడ విశేషం... దీంతో ఒకరి తరువాత ఒకరు అన్నట్లు 10, 15 రోజులకు ఒక బర్త్‌డే సెలబ్రేషన్స్ పట్టణంలో జరుగుతుండటంతో దీనిపై ప్రజల్లో సహితం విశేషమైన చర్చలు మొదలయ్యాయి. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఈ బర్త్‌డేల సంబరాలు ఎక్కువైపోయాయని పలువురు ప్రజలు బాహాటంగానే వాపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, తరువాత అధికార పార్టీ నుంచి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి బర్త్‌డేల కార్యక్రమాలు జరిగాయి. అనంతరం బీజేపీ పార్టీ నాయకుల బర్త్‌డేలు అన్ని కేవలం 40 రోజుల వ్యవధిలోనే వరుసుగా పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, శ్రీవర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డిల బర్త్‌డేలు రావడంతో ఒక్కసారిగా ఈ బర్త్‌డేల పై చర్చలకు దారి తీసింది. మొత్తం మీద ఎన్నికల హడావిడి అంతా ఈ సంబరాల్లో కనిపిస్తుంది. గత సంవత్సరం, అంతకుముందు ఇలాంటి సంబరాలు మాములుగా జరిగినా ఈ ఏడాది మాత్రం ఓ రేంజ్‌లో సాగుతున్నాయి. ఎన్నికలు అయిపోయే వరకు ఇంకా ఎన్నికల బరిలో నిలబడే నాయకులు ఎందరు ఉన్నారో... వారి బర్త్‌డేలు మరెన్ని చేస్తారో వేచి చూడాల్సిందే...





ఉత్సవాలకు ముస్తాబైన ముర్షద్ దర్గా

## ఈనెల 29 నుంచి ముర్షద్ దర్గా ఉర్సు ఉత్సవాలు

**తాండూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తాండూరు పట్టణంలోని ముర్షద్ దర్గాలో హజరత్ సయ్యద్ ఆబ్దుల్ కరీం సాహెబ్ ఖిల్లా చిప్తి, ఖలందరి, మిర్జాయి రహమతుల్లా ఆలై 77వ ఉర్సు ఉత్సవాలు, హజ్రత్ సయ్యద్ అబ్దుల్ సలీం పాష సాహెబ్ ఖిల్లాచిప్తి ఖలందరి మిర్జాయి రహమతుల్లా అలై వ17 ఉర్సే షరీఫ్ ఉత్సవాలు ఈనెల 29 మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు సయ్యద్ అబ్దుల్‌గని పాష తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జల్సాతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. బుధవారం సాయంత్రం 7గంటలకు గంధం కార్యక్రమం, గురువారం దీపోత్సవం, రాత్రి ఖవ్వాలి, శుక్రవారం నమాజ్ బాద్ ఫజర్ తిలావత్, దివ్యఖురాన్(పాతేహా) కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటి ప్రతినిధులు సయ్యద్ అబ్దుల్ గఫూర్ పాష, సయ్యద్ అబ్దుల్ ఖుర్షీద్ పాష, సయ్యద్ అబ్దుల్ అన్వర్ ఫాష, అబ్దుల్ జావిద్ పాషలు వెల్లడించారు. ఈ ఉత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరోవైపు ఈ ఉత్సవాల్లో తాండూరు పట్టణంతో పాటు వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. అదేవిదంగా కర్ణాటకలోని పలు ప్రాంతాలనుంచి వందలాదిమంది భక్తులు ఉర్సు ఉత్సవాల్లో పాల్గొంటారు.

## శ్రీవైష్ణవి ఆత్మగౌరవ భవణానికి శంకుస్థాపన

### పాల్గొన్న మంత్రులు మల్లారెడ్డి, గంగుల కమలాకర్

**బోడుప్పల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త) :** తెలంగాణా సమాజంలో అన్ని కులాలు, వర్గాల ప్రజలు ఆత్మ గౌరవంతో జీవించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారని మంత్రులు గంగుల కమలాకర్, చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం పీర్జాదిగూడ నగరంలో చాద్దాత శ్రీ వైష్ణవి ఆత్మ గౌరవ భవణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణా సమాజంలో ప్రజలందరూ గౌరవంగా జీవించే విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ,సమాజంలో వెనుకబడిన వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి,కార్పోరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 27,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తున్న డిక్లరేషన్‌లతో అధికార పార్టీలకు వనుకు పడుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వీర్లపల్లి శంకర్ హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజు రోజుకు ధరలు పెంచుతు సామాన్యుల నడ్డి విరుస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామిలు నేరవేర్చడంలో విఫలమైయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి మాత్రమే ఇప్పటి ధర్శనమిస్తుందని ఆయన పెర్కొన్నారు. వైస్ఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి ఆంక్షలు లేకుండ ఇండ్లు, భూములు, రేషన్ కార్డులను ప్రజలకు పంపిణి చేసినట్లు ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీల నాయకులను మబ్యాపెట్టి తమ పార్టీలోకి లాకుంటున్నారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, మహిళ అధ్యక్షురాలు పిట్ట రజిత, గిరిధర్, శశిధర్, ఎల్లేశ్వర్, సత్యయ్య, బాలయ్య, అంజనేయులు, జితెందర్‌రెడ్డి, నర్సింహులు, సలీం, శేఖర్, అన్వర్, ఖలీల్, పాపయ్య, శ్రీనివాస్, మల్లేష్, వెంకటయ్య, వేణుగోపాల్, భాస్కర్, రవి, సురేందర్, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

## ఘనంగా గడిమైసమ్మ తల్లి బోనాలు


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**మేడ్చల్, ఆగస్టు 27. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని గడిమైసమ్మ భోనాల ఉత్సవాలు ఆది వారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి తరలివెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం అభిషేకం, కుంకుమార్చన, అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. అదే విదంగా భోనాలతో మహిళలు ప్రదక్షణలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. సాయంత్రం వివిద యువజన సంఘాలు, నాయకులు పెద్ద ఎత్తున ఫలహార బండ్లు, తొట్టెల ఊరేగింపు నిర్వహించి బజాబజంత్రీలతో వివిద కాలనీల నుండి ఆలయానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు, వివిద పార్టీల నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.


ఫలహార బండి ఊరేగింపు

# విద్యాశాఖ మంత్రి సుడిగాలి పర్యటన

### శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో సబిత సరికొత్త రికార్డు ఒకే రోజు 60 కార్యక్రమాలు చేపట్టిన మంత్రి

**మహేశ్వరం, ఆగస్టు 27, (ప్రభాతవార్త) :** ఒకటి రెండు కాదు ఏకంగా 60 కార్యక్రమాలు ఒకే రోజు చేపట్టి మంత్రి సబితాఇంద్రారెడ్డి సరికొత్త రికార్డు సృష్టించింది. వేల కోట్ల నిధులతో మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ నిరంతరం ప్రజల సమాక్షంలోనే గడుపుతున్నారు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. ఆదివారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణాభివృద్ధి శాక మంత్రి కేటీఆర్ సహాకారంతో మహేశ్వరం నియోజకవర్గంలోని రెండు కార్పోరేషన్లు, రెండు మున్సిపాలిటీలలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ మహేశ్వర పర్యాటనలో విడుదల చేసిన 150 కోట్లతో రెండు కార్పోరేషన్లలో, మున్సిపాలిటీలలో వివిధ అభివృద్ధి పనులు చేపడతాం.. బడంగ్‌పేట్ కార్పోరేషన్‌కు మంజూరు చేసిన 50 కోట్లతో ప్రణాళికలు రూపొందించి త్వరలో పనులకు శ్రీకారం చుడుతాం అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్పోరేషన్ పరిధిలో ట్రంక్ లైన్లు, నాళాల నిర్మాణాలతో వరద నీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయి. తాగునీటి సమస్య లేకుండా చేయడానికి 210 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైపులైన్లు ట్యాంకులు,, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో బడంగ్ పేట్, మీర్‌పేట్, జల్‌పల్లి, తుక్కుగూడల పరిధిలోని 11 చెరువులలో 47 కోట్ల రూపాయలతో అభివృద్ధి, సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలే బలం బలగం అని, నియోజకవర్గ సమగ్రాభివృద్ధి తన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సంపూర్ణ సహాకారంతో గతంలో చేసిన వాగ్దానాలతో పాటు చేయకున్న వాటిని కూడా నెరవేర్చి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. సంక్షేమం అభివృద్దే నినాదాలుగా విధానాలుగా రెండు కళ్లలాగా చూస్తూ మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాటానికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్య, వైద్యం, విద్యుత్, చెరువుల సుందరీకరణ, నాళాల అభివృద్ధి, దేవాలయాలు, దర్గాలు, చర్చిల అభివృద్ధి రోడ్లు లైట్లు తాగునీరు, డ్రైనేజీలు, అర్బన్ పార్కులతో పాటు నియోజకవర్గంలో అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేస్తున్నాం అన్నారు. నియోజకవర్గానికి వేల కోట్ల నిధులు ఇస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరొక సారి ఆశీర్వదించాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. రైతు బంధు, భీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్లు, దళిత బంధు, బీసీ, మైనార్టీ, బంధు, గృహ లక్ష్మి, డబుల్ బెడ్ రూం, పేదలకు ఇళ్ల స్థలాల లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కేసీఆర్ సర్కార్‌కు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు. కాలనీల్లో సమస్యలు తీర్చటానికి, మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి వస్తున్న మంత్రి సబితా ఇంద్రారరెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, మంగళహారతులు పడుతున్న మహిళమణులు. ఆయా డివిజన్లకు కోట్లాది రూపాయల నిధులు తెచ్చి వాటి రూపురేఖలు మార్చుతున్న మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న కార్పోరేటర్లు, ఒక ప్రత్యేక విజన్‌తో నియోజకవర్గంపై ఉన్న పూరినత అవగాహనతో మంత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధిలో మంత్రికి మరెవరూ సాటి రారని, నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజల మనిషిగా నిలుస్తున్నారనాన్నరు. ఏ ఒక్క రంగం అని కాకుండా అన్ని రంగాల సమాగ్రాభివృద్దే ధ్యేయంగా మంత్రి సబితాఇంద్రారెడ్డి ముందుకు వెళ్తూ ప్రజల ఆశీస్సులు పొందుతున్నారని పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, పార్టీ ఫ్లోర్ లీడరు అర్జున్, డీప్యూటీ ఫ్లోర్ లీడర్ యాతం పవన్, ఆయా డివిజన్ల కార్పోరేటర్లు కవితరామిడి రాంరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలితకృష్ణ, బోయేపల్లి దీపికాశేఖర్‌రెడ్డి, స్వప్న వెంకట్‌రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్‌రెడ్డి, స్వప్న జంగారెడ్డి, లిక్కి మమత, కృష్ణారెడ్డి తదితరులు పేర్కొన్నారు. సబితమ్మకు అండగా కార్పోరేషన్ ప్రజలు నిలుస్తున్నారన్నారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి ప్రధాతగా సబితా ఇంద్రారెడ్డి నిలుస్తున్నారన్నారు. అనంతరం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 26, 24, 03,02, 04, 05,01,22, 30 డివిజన్‌లలో వరుసగా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్పోరేటర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహాశీల్దార్

కొడంగల్,ఆగస్టు 27ప్రభాతవార్త

కొడంగల్ మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహాశీల్దార్ బి.విజయ్‌కుమార్, డిప్యూటీ తహాశీల్దార్ సురేష్‌లు పరిశీలించారు.కొడంగల్ మండలంలోని చిట్లపల్లి.అంగడిరైచూర్, రుద్రారం,అన్నారం,టేకుల్‌కోడ్ తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతు 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులను కొత్తగా ఓటరుగా నమోదు చేయడం జరుగుతుందన్నారు.కొత్త ఓటరు నమోదుతో పాటు మార్పులు, చేర్పులు తదితర వాటికి సం భందించి బీఎల్ఓలు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు.కాగా ఆదివారం ఫాం నెంబర్-6కు సంభందించి కొడంగల్ మండలంలో 142,ఫాం నెంబర్-7కు సంభందించి-3,ఫాం నెంబర్-8కి సంభందించి-23 ధరకాస్తులు రావడం జరిగిందని తహాశీల్దార్ తెలిపారు.

## బోడుప్పల్‌లో అదృశ్యమైన గృహిణి

**బోడుప్పల్, ఆగస్టు 27 (ప్రభాతవార్త) :** భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా గృహిణి ఇల్లు వదిలివెళ్లిపోయిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏఎస్ఐ జె.నర్సిరెడ్డి కథనం ప్రకారం పి.సునితాదేవి (37), అనిల్ పాశ్వాన్ భార్యాభర్తలు. బోడుప్పల్‌లోని దేవేందర్ నగర్‌లో నివసిస్తున్నారు. ఈ నెల 21వ తేదీ రాత్రి భార్యాభర్తలు గొడవపడ్డారు. 22వ తేదీ ఉదయం అనిల్ పాల ప్యాకెట్ కోసం దుకాణానికి వెళ్లి తిరిగి వచ్చే సరికి సెల్ ఫోను ఇంట్లోనే వదిలి సునితాదేవి వెళ్లి పోయింది. ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో అనిల్ మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కోట్‌పల్లి, ఆగస్టు 27,ప్రభాతవార్త;** కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు బేగారి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, అధ్వర్యంలో ఆదివారం నాడు అయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్బంగా వికారాబాద్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పి, నర్సింహారెడ్డి మాట్లాడుతూ. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి చేరికలు ఉంటాయన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. గ్రామాలల్లో ప్రతి కార్యకర్త కృషి చేయలని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రంలో మోత్కుపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, యువ నాయకులు దుర్గం చెర్వు పాండు, ఉపాధ్యక్షులు సురేష్, బాబు, అరుణ్, ప్రశాంత్, మల్ల మోహన్, తదితరులు ఉన్నారు,

## ఎమ్మెల్యే పట్నం చొరవతో ముమ్మరంగా ఈద్గా పనులు

**దౌల్తాబాద్, ఆగస్టు 27 ( ప్రభాత వార్త)**: కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి చొరవతో దౌల్తాబాద్ మండల పరిధిలోని దేవరఫస్లాబాద్‌లో ఈద్గా పనులు ముమ్మరంగా కొనసాగుతూ తుది దశకు చేరుకున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకులు తెలిపారు. నియోజకవర్గంలో అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా నియోజకవర్గం అన్నీ విధాలుగా అభివృద్ధి జరిగిందన్నారు.

## టీఎస్‌సీపీఎస్ఈయు మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**దౌల్తాబాద్, ఆగస్టు 27 ( ప్రభాత వార్త)**: కొడంగల్ మండల తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక అక్షర హైస్కూల్‌లో జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల అనిల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా ఇల్లూరి క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శిగా దినేశ్‌సింగ్, కోషాధికారిగా లక్ష్మీనారాయణ, సహ అధ్యక్షులుగా సేవ్యానాయక్, గోపాల్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా అశోక్, ఐసాక్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, మండల అధ్యక్షుడు మాట్లాడుతూ సీపీఎస్‌ను ప్రభుత్వం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేంత వరకు పోరాటం చేస్తామని తీర్మానం చేశా రు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనంద్‌రావు, జైపాల్‌నాయక్, కరుణాకర్, రఘు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

**కోట్‌పల్లి, ఆగస్టు 27,ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల మండలపరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం నాడు ఉదయం ఎనిమిది గంటలకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్ తెలిపారు. ఈకార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, సకాలంలో హాజరై విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు,

## ఘట్‌కేసర్ రెడ్డి సంఘం అధ్యక్షులుగా కట్టా జనార్దన్‌రెడ్డి ఎన్నిక



ఘట్‌కేసర్‌లో జరిగిన రెడ్డి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన జనార్దన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

**ఘట్‌కేసర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రెడ్డి సంఘం అధ్యక్షులుగా కట్టా జనార్దన్‌రెడ్డి ఎన్నికయ్యారు. రెడ్డి సంఘం అధ్యక్ష పదవికి నలుగులు అభ్యర్థులు పోటీ పడగా జనార్దన్‌రెడ్డి 43 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఘట్‌కేసర్‌లోని రెడ్డి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన కట్టా జనార్దన్‌రెడ్డికి 113 ఓట్లు, కొమ్మిడి రాజేశ్వర్‌రెడ్డికి 70 ఓట్లు, చందుపట్ల ధర్మారెడ్డికి 45 ఓట్లు, మారం లక్ష్మారెడ్డికి 20 ఓట్ల చొప్పున ఓట్లు వచ్చాయి. సంఘ ంలో మొత్తం 280 మంది ఓటర్లకు గాను 248 సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల అన ంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి సోమయ్య ప్రకటించారు. రెడ్డి సంఘం అధ్యక్షులుగా కట్టా జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గడీల సంజీవరెడ్డి, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, కోశాధికారిగా అల్వా జైపాల్‌రెడ్డి, కార్యవర్గసభ్యులుగా గడీల రామచంద్రారెడ్డి, డి.పురుషోత్తంరెడ్డి, బొక్క సంజీవరెడ్డి, పాటి మైహిపాల్‌రెడ్డి, కట్టా హరినాథ్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన జనార్దన్‌రెడ్డిని సంఘం నాయకులు, సభ్యులు పూలదండలు వేసి శాలువాతో సన్మానించి అభినందించారు. రెడ్డి సంఘం అభివృద్దికి తన వంతు కృషి చేస్తానని, రెడ్డి సామాజిక వర్గంలో పేద రెడ్డిలను అభ్యున్నతికి రాష్ట్ర రెడ్డి సంఘంతో సమన్వయంతో పని చేస్తానని జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు.

## మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

**పెద్దశంకరంపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:** మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీటవేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 40 కుటుంబాలకు చెందిన మైనా రిటీలు కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో సిఎం కేసీఆర్ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మైనారిటీల్లోని పేదలు, నిరుద్యోగులకు సొంత వ్యాపారాలు నిర్వహించుకోవడానికి మైనారిటీ బంధు పథకం కింద లక్ష రూపాయల ఉచిత గ్రాంట్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీ పంతులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, ఎంపీటీసీలు వీణ సుభాష్‌గౌడ్, దత్తు పాల్గొన్నారు.



ఏసీపీగా పదోన్నతి పొందిన కాట్న సత్తయ్యను సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకులు

## కురుమలు అన్ని రంగాల్లో రాణించాలి

**షాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** కురుమలు అన్ని రంగాల్లో రాణించాలని కురుమ సంఘం మండల అధ్యక్షులు మద్దూరి పాండు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని స్టార్ గార్డెన్‌లో కుమ్మరిగూడ గ్రామానికి చెందిన కాట్న సత్తయ్య లక్డికాపూల్ ఏసీపీగా పదోన్నతి పొందిన సందర్భంగా షాబాద్ మండల కురుమ సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కురుమలు తమ పిల్లలను మంచిగా చదివించాలన్నారు. అప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్గ సత్తయ్య, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, మండల ఉపాధ్యక్షులు నారాయణ, సంఘం నాయకులు బర్కు కృష్ణ, నరేందర్,చిన్నయ్య, యాదయ్య, సత్యనారాయణ, రాజు, గోపాల్, నర్సింలు, మల్లేష్, సాయిలు తదితరులు ఉన్నారు.

## పొన్నాల్‌లో పిపిఎల్ క్రీడా పోటీలు



విజేతలకు బహుమతులను అందజేసిన మండల నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, ఆగస్టు 27, ప్రభాతవార్త** పొన్నాల్ గ్రామంలో పిపిఎల్ పొన్నాల్ ప్రీమియం లీగ్ మ్యాచ్ క్రీడా పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను కప్‌లను మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌రెడ్డి, పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొని అందజేశారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామంలో జరిగిన పిపిఎల్ క్రికెట్ పోటీలలో ఫైనల్‌లో లెజెండ్ టీమ్, బూర్జ్ టీమ్‌లు తలపడగ , లెజెండ్ టీమ్ విన్నర్‌గా, బూర్జు టీమ్ రన్నర్‌గా నిలిచి కప్‌లను అందుకున్నారు. ఈ పోటీలలో బహుమతులను రాష్ట్ర కార్మికశాఖమంత్రి సిహెచ్ మల్లారెడ్డి అందించినట్లు వారు తెలిపారు. విన్నర్, రన్నర్ టీమ్‌ల యువ క్రీడా కారులను నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పి.సతీష్‌రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి కలికోట ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి రమేష్, మాజీ ఎంపిటిసి బి.సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచు శంకర్, వార్డుసభ్యులు శివశంకర్, నాయకులు మురళి, మధు, మల్లేశ్,రవి, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షా బంధన్

**శంకర్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** విశ్వ గురువుగా భారత్ రూపుదిద్దుకుంటోందని మందాడ శ్రీధర్‌రెడ్డి, సిద్ధి రమేష్ అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక డిఎంఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం రక్షా బంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలను జరుపుకోవడం ద్వారా మన దేశ నిజమైన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. తద్వారా దేశ భక్తి, ఐక్యత పెరుగుతుందని అన్నారు. రక్షా బంధన్ విశిష్టత, పూర్వకాలంలో ఉన్న ఈ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. కరోనా సమయంలో దాదాపుగా 54 దేశాలకు కరోనా టీకా ఉచితంగా భారత్ అందించిందని, చంద్రయాన్ 3 ద్వారా భారత్ అగ్రదేశాల సరసన నిలిచిందని తెలిపారు. దీంతో భారతదేశం విశ్వగురువుగా అవతరిస్తోందని అన్నారు. రక్షాబంధన్ కార్యక్రమంలో నేను నీకు రక్ష, నువ్వు నాకు రక్ష, మనిద్దరం దేశ సంస్కృతికి రక్ష అంటూ రక్ష కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి కండ కార్యవా నాగిరెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, అచ్చిరెడ్డి, కనకయ్య, కాశీనాథ్, దండు రాఘవేందర్, మిరియాల శ్రీనివాస్, సంపత్‌కుమార్, ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు మల్లేశం, బాలాజీ, కృష్ణయ్య, జంగయ్య, లక్ష్మారెడ్డి, హరిశంకర్, రాజేందర్, రాఘవేందర్, శ్రీనివాస్, సామాజిక సమరసత కండ కన్వీనర్ శ్రీను, మాతృమూర్తులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న తహసిల్దార్ కిషన్

**పెద్దేముల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** 18 ఏండ్లు నిండిన యువతి, యువకులు ఓటు నమోదును తప్పనిసరి చేసుకోవాలని తహసిల్దార్ కిషన్ అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం జైరాంతాండాలో ఓటు నమోదు కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ఫార్మ్ 6 కింద 120 దరఖాస్తులు, ఫార్మ్ 7 కింద 3 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా తహసిల్దార్ కిషన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు లేని పౌరుడికి ఉనికి లేదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైన ఆయుధం లాంటిదని, అందుకు 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆర్ఐ రాజురెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అవినాష్,పంచాయతీ కార్యదర్శి రజిత, నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్‌లో హరేరామ హరేకృష్ణ సంకీర్తన కార్యక్రమం

**శామీర్‌పేట, ఆగస్టు 27, ప్రభాతవార్త** లక్ష్మాపూర్ గ్రామంలోని శివాలయంలో హరేరామ హరేకృష్ణ సంకీర్తన (పూజా) కార్యక్రమం జరిగింది. ఆదివారం మూడు చింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ శివాలయంలో ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు శతకోటి హరేరామ, హరేకృష్ణ నామస్మరణతో భక్తి పారవశ్యంలో భక్తులు మునిగి పోవటం జరిగింది. శివాలయంలో భజన కార్యక్రమం కొనసాగింది. హరేరామ హరేకృష్ణ పారాయణంతో భక్తులు నామస్మరణతో శివాలయ ప్రాంగణం మారుమోగింది. ఈ సంకీర్తన కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామంలోని వృద్దులు, యువకులు, పిల్లలు కూడ పాల్గొని హరేరామ హరేకృష్ణ నామస్మరణలో పాల్గొన్నారు.

## భంగపడ్డ ఆత్మకూర్ నాగేష్-పయనం బిజెపి వైపేనా?

**సదాశివపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** సంగారెడ్డి శాసనసభ స్థానం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు అవకాశం కల్పించడంతో టికెట్టును ఆశించిన ఆత్మకూర్ నాగేష్‌కు బంగపాటు తప్పలేదు. విద్యావంతుడైన ఆత్మకూర్ నాగేష్ శాసన సభ్యుడిగా ప్రజా సేవ చేయాలని కొంత కాలంగా ఆశిస్తూ వచ్చారు. ఆత్మకూర్ నాగేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనిషిగా నియోజకవర్గంలో గుర్తింపు పొందారు. బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆత్మకూర్ నాగేష్ ఆశలపై నీళ్లు చల్లడంతో మనస్థాపానికి గురై మీడియాకు అందుబాటులో లేకుండా పోయారు. ప్రజా సేవే లక్ష్యంగా పెట్టుకున్న ఆత్మకూర్ నాగేష్‌కు బిఆర్ఎస్ అవకాశం కల్పించ కపోవడంతో శాసన సభ తలుపులు తట్టాలన్న ఆశతో ఉన్న ఆత్మకూర్ నాగేష్ భారతీయ జనతా పార్టీలో చేరి పోటీ చేయాలన్న ఉద్దేశంతో ఉన్నట్లు నియోజకవర్గంలో ప్రచారం జోరందుకుంది. గుజరాత్‌కు చెందిన తన మిత్రుల సహకారంతో బిజెపి జాతీయ, రాష్ట్రనాయకులతో టచ్‌లో ఉన్నట్లు నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. తనకు బిజెపి అవకాశం కల్పిస్తే విజయం ఖాయ మని ఆత్మకూర్ నాగేష్ మిత్రులు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఉన్న లింగాయత్‌లు, యువత అండదండలు తనకు అండగా ఉంటారని ఆత్మకూర్ నాగేష్ బలంగా నమ్ముతున్నట్లు ప్రచారం జోరందుకుంది.



బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 27,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్శితులై పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ అందరిని గుర్తిస్తుందని ఆయన పెర్కోన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు పాటు పాడాలని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు గ్రామ స్థాయి కార్యకర్తలు ఎంతో కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, అక్రమ్ , పడకింటి వెంకటేష్, శేఖర్, రాములు, అశోక్, అన్వర్, జబ్బార్, శివకుమార్, యాదయ్య, శివరాజ్, లక్ష్మన్ తదితరులు పాల్గోన్నారు.

## కార్మికుల పరిష్కారం కోసమే సీఐటీయూ



నాగర్‌కుంటలో సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న దేవేందర్

**షాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** కార్మికుల పరిష్కారం కోసమే సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని నాగర్‌కుంటలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....సీఐటీయూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఎదిగిందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు కొమ్ముకాస్తూ కార్మిక వ్యతిరేకిగా మారారన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తే సీఎం కేసీఆర్ వారి సమస్యలను పరిష్కరించకుండా కేవలం రూ.5లక్షల ప్రమాదబీమా ప్రకటించాడని విమర్శించారు. కార్మికుల జీతాలు పెంచి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు నరసింహ, సత్తయ్య, కవిత, మల్లయ్య, రాంచెంద్రయ్య తదితరులు ఉన్నారు.

## చేవెళ్ల సభతో కాంగ్రెస్ నేతల్లో ఊపందుకున్న ఉత్సాహం

**శంకర్‌పల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** చేవెళ్ల ప్రజా గర్జన సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సా హం వెల్లివిరుస్తోంది. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ సభ విజయవంతం కావడంపై శంకర్‌పల్లి సొసైటీ డైరెక్టర్ కడిగారి రాజశేఖర్‌రెడ్డి, రావులపల్లి వార్డు సభ్యులు సరిత వెంకట్‌రెడ్డి, విష్ణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమ్మరి విష్ణువర్ధన్ సంతోషం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. సభను విజయవంతం చేయడానికి కృషి చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 705 మందికి వైద్య పరీక్షలు..మందుల పంపిణీ



వైద్య శిబిరంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైఎస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డులోని ఇడబ్ల్యుఎస్‌కాలనీ స్వామి వివేకానంద కమ్యూనిటీహాలు ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె, వైఎస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. వెంకటాపూర్ నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 705 మందికి బీపీ, షుగర్ ఇతర పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. నీలిమ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఇక్కడ పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు 50 శాతం రాయితీ ఆరోగ్య కార్డులను అందజేయడం పట్ల వారు నిర్వహకులను అభినందించారు. నీలిమ ఆసుపత్రి సీఓఓ ఎస్.నీలిమ, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, దేవరకొండ పద్మచారీ, అబ్బగౌని మీనా, నాయకులు బర్ల హరిశంకర్, పల్లె విజయ్‌గౌడ్, ఎండి.నజీర్, బండారు రాందాసు, రఘునాథ, పవన్‌కుమార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గ మైనారిటీసెల్ ఉపాధ్యక్షులుగా సయ్యద్అష్రఫ్ నియామకం



వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా నియామకపు పత్రం అందుటుంటున్న సయ్యద్ అష్రఫ్అలీ

**ఘట్‌కేసర్, ఆగష్టు 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్ నియోజకవర్గ మైనారిటీసెల్ ఉపాధ్యక్షులుగా సయ్యద్ అష్రఫ్‌అలీ నియమితులయ్యారు. ఈమేరకు మేడ్చల్ నియోజకవర్గం మైనారిటీసెల్ చైర్మన్ షైక్‌ఖలీల్ ఆయన నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా అష్రఫ్‌అలీ నియామకపు పత్రాన్ని అందుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన అ ష్రఫ్‌అలీ కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తుండటంతో ఆయనను మేడ్చల్ నియోజకవర్గ మైనారిటీ విభాగం ఉపాధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. మైనారిటీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కేవలం కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనని ఇతర పార్టీలో గుర్తింపు ఇవ్వరని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, మేడ్చల్ జిల్లా మైనారిటీసెల్ కార్యదర్శి ఎం.ఎ.రహమాన్, నాయకులు మామిండ్ల ముత్యాలుయాదవ్, నర్సింహ్మాయాదవ్,మధు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కొండపాక, ఆగస్టు 27, ప్రభాతవార్త

కొండపాక గ్రామానికి చెందిన రేపాక కనకయ్య తండ్రి పర్శరాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదర్చారు, అనంతరం నిరుపేద కుటుంబ కావడంతో అంత్యక్రియల కోసం రూ॥ 10 వేలు ఆర్థిక సహాయంగా అందించారు.

## ఏడుపాయల్లో భక్తుల సందడి

**పాపన్నపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పవిత్ర శ్రావరణ మాసం ఆదివారం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం భక్తులతో సందడి మారింది. ఆదివారం సెలవు రోజుతో పాటు శ్రావణ మాసం కావడతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తమ పిల్లాపాపలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలను అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి కుంకుమార్చన, ఓడిబియ్యం నింపడం తదితర పూజా కార్యక్రమాలు అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్ కుమార్, నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్‌లు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాలను ఎస్ఐ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తగు బందోబస్తును నిర్వహించారు.

## కేతకి ఆలయంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ పూజలు

**ఝరాసంగం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర వైద్య మౌలిక సదుపా యాల సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయ గర్భగుడిలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా శ్రీనివాస్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసదాలు అందింఇ శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, బిఆర్ఎస్ నాయకులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## రేవణ సిద్దేశ్వర ఆలయంలో పూజలు

**ఝరాసంగం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** శ్రావణ మాసం ఆదివారాన్ని పురస్కరించుకుని శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి రుద్రాభిషేకం, పత్రి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు జహీరాబాద్ జైగురు దత్త టీం సభ్యుల, సూర్యోదయ దెవలపర్స్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ విరీష శివకుమార్ స్వామి సహకారంలో ప్రసాద వితరణ(అన్నదానం) నిర్వహించారు. కార్యక్రమంలో సుజాత దత్తానందర్‌రెడ్డి, పోలీస్ ప్రవీణ్‌పాటిల్, బిఆర్ఎస్ యూత్ నాయకులు రాయికోడ్ మండల ప్రశాంత్‌పాటిల్, పరమేష్‌పాటిల్, చెన్నప్ప, జనార్ధన్ రెడ్డి, విష్ణు, రాజు పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంగారెడ్డిలో కురుమ యువత సమావేశం

**సదాశివపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ఈ నెల 28వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా కురుమ యువత ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి జిల్లాలోని కురుమ యువకులు, కుల పెద్దలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కురుమ సంఘం యువత జిల్లా అధ్యక్షులు కె ప్రవీణ్‌కుమార్ కురుమ సూచించారు. ఆదివారం పట్టణంలో నిరసన కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కుల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రానున్న శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని ప్రకటిం చిన అభ్యర్థులలో ఏ ఒక్కరు కురుమ కులానికి చెందిన వారు లేరని, ఇది కురుమలను అవమానం చేయడం కాదా అని ప్రశ్నించారు. కురుమలను ఓట్లేసే యంత్రాలుగానే చూస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి తమ నిరసన తెలిపేందుకే నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, కార్యక్రమం విజయవంతం అయ్యేలా కురుముల తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఉదయం 10 గంటలకు సంగారెడ్డి పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ర్యాలీగా సంగారెడ్డి చౌరస్తాలో నిరసన తెలుపడం జరుగుతుందన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**చౌటకూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధుల కుటుంబాలను ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదివారం పరామర్శించారు. లింగంపల్లి గ్రామానికి చెందిన వెంకటకిష్టాపూర్ ఎంపిటిసి సభ్యురాలు శేషగైడెం మల్లమ్మ భర్త రాములు, వెండికోలు గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ భోజన్నగారి శ్రీనివాస్‌గౌడ్ తల్లి కస్తూరి, బిఆర్ఎస్ చక్రియాల్ గ్రామ అధ్యక్షులు తుంగె అనంత్ తల్లి శంకరమ్మలు ఇటీవల అనారోగ్యంతో కానరాని లోకాలకు చేరిపోవడంతో విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లోని బాధితులకు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి ఉపాధ్యక్ష, కార్యదర్శులు చౌకంపల్లి శివకుమార్, నాగులపల్లి శ్రీహరి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బక్కారెడ్డి కిష్టారెడ్డి, నాయకులు దేవుని గోపాల్, బేగరి అశోక్, ఏర్పుల రాజేందర్, సునీల్ తెంగె మల్లేశం, బుచ్చాగౌడ్, నీరుడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బసవ సేవ సదన్‌లో విద్యార్థులకు కరాటే పరీక్షలు

**సదాశివపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని బసవ సేవ సదన్‌లో ఆదివారం జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో కరాటే పరీక్షలు నిర్వహించారు. కరాటే పరీక్షలకు జిల్లాలోని జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, పటాన్‌చెరు, సదాశివపేట, ఝరాసంఘం, జోగిపేట, కంది తదితర మండలల నుంచి కరాటే పరీక్షలకు పెద్ద సంఖ్యలో (4 వందల మంది) హాజరై పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమానికి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హజరై కరాటే పరీక్షలు రాసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. కరాటే పరీక్షలకు హాజరై ప్రతిభ చాటిన విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బ్లాక్, బ్రౌన్, బ్లూ, గ్రీన్, రెడ్ బెల్టులను ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమంలో రైతు సమాఖ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు పృథ్వీరాజ్, వీరేశం, గంట శివయ్య, మహేష్, నర్సింగ్ రావు, అసోసియేషన్ బాధ్యులు సి చందర్ కె శంకర్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘాన్ని బలోపితం చేస్తాం

-యువజన కమిటీ బాధ్యులు

**పాపన్నపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** ముదిరాజ్ సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామాల్లో యువజన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్, యువ జన మండల అధ్యక్షులు పుట్టి కిరణ్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని బాచారం, సీతానగరం గ్రామాల్లో ముదిరాజ్ యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల యువజన సంఘం అధ్యక్షులు పుట్టి కిరణ్ కమిటీ బాధ్యులకు నియామకపత్రాలు అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారికి శాలువాలతో సత్కరించారు.

**యువజన కమిటీల వివరాలు...**

బాచారం ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షులుగా గౌరగారి అల్లమయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా పోలీసు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా కర్రెల కృష్ణ, కోశాధికారిగా జానకి శ్యామ్, కార్యదంర్శిగా రావుగారి లక్ష్మీనారాయణ, సీతానగరం యువజన సంఘం అధ్యక్షులుగా భూమన్నోళ్ల మల్లేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా అంతనోళ్ల నవీన్, ప్రధాన కార్యదర్శిగా పోచమ్మ రాళ్ళ వేణు, కోశాధికారిగా భూమన్నోళ్ల వెంకటేశం, కార్యదర్శిగా పోచమ్మరాళ్ల బేతయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

